## Summary:

### Market volatility to persist for some more time

Only a few shares have contributed to the recent market highs. Share prices of companies in Auto, Pharma, Metals have been going lower. Defaults by NBFCs is hurting the market sentiment. the new budget will have an impact. Private banks and consumer companies will see good business going forward. There will be good opportunities to invest for the long term over the next 2 years.

ELSS fund to be launched. few details about the existing schemes.


## Original Article (Next Page):




# మరికొంత కాలం అనిశ్చితే

**దేశీయ స్టాక్‌మార్కెట్ జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకునప్పటికీ పోర్టుఫోలియోలు మాత్రమే పెరగలేదు. ఇందుకు కారణాలను పీపీఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ సీఈవో నీల్ పరాగ్ ఫారిఖ్ విశ్లేషించారు. ఆ విశేషాలు..**

దేశీయ స్టాక్ మార్కెట్ మరికొంత కాలం అనిశ్చిత పరిస్థితులనే ఎదుర్కొనే అవకాశం ఉంది. ఆటో, ఫార్మా, మెటల్స్ వంటి కీలక రంగాలు గత కొంత కాలంగా స్తబ్దుగా ఉన్నాయి. కేవలం కొన్ని ఎంపిక చేసిన షేర్లలో వచ్చిన ర్యాలీ కారణంగానే ప్రధాన ఇండెక్స్‌లు జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఎన్‌బీఎఫ్‌సీల సంక్షోభం సమసిపోయినట్టుగానే కనిపించినా, కొత్తగా వెల్లడవుతున్న డిఫాల్ట్ జాబితాతో సెంటిమెంట్ దెబ్బతినే అవకాశం ఉంది. మరిన్ని ఎన్‌బీఎఫ్‌సీలు కూడా ఈ సంక్షోభంలో కూరుకునే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.



**నీల్ పరాగ్ ఫారిఖ్**
సీఈవో, పీపీఎఫ్ఏఎస్
మ్యూచువల్ ఫండ్

దీనికి తోడు మార్కెట్ ప్రస్తుతానికి గరిష్ట స్థాయి పీఈ నిష్పత్తితో ట్రేడ్ అవుతున్నది. దీంతో మార్కెట్‌లో మదుపు చేయడానికి సానుకూల పరిస్థితులు కనిపించడంలేదు. వచ్చే ఏడాది కాలం గడ్డుకాలంగానే భావించవచ్చు. మరి కొన్ని రోజుల్లోనే కేంద్రంలోని కొత్త ప్రభుత్వం సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ బడ్జెట్‌లో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రవేశపెట్టబోయే చర్యలు మార్కెట్ భవిష్యత్‌ను నిర్ణయించనున్నాయి. కొత్త ప్రభుత్వం, పూర్తి స్థాయి మెజారిటీతో ఏర్పడినందున ప్రజాకర్షక పథకాలకు కూడా అవకాశం ఉండే అవకాశం ఉంది. సమీప భవిష్యత్ లో ప్రైవేట్ రంగ బ్యాంకులు, కన్జూమర్ రంగాలు మెరుగైన పనితీరును కనబరిచే అవకాశాలున్నాయి. కొన్ని ఎంపిక చేసిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో కూడా రికవరీ ఛాయలు కనిపిస్తున్నాయి. వీటిలో మదుపు చేయడం స్వల్ప మొత్తాల్లో ప్రారంభించవచ్చు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో ఎస్ఐపీ మార్గంలో మదుపు చేయడం ఉత్తమం. మార్కెట్ రిస్కులను తగ్గించుకునే వీలుంటుంది. ప్రస్తుతానికి మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగినా, వచ్చే రెండేండ్ల వ్యవధికి మదుపు చేయవచ్చు.

## ఈఎల్ఎస్ఎస్ ఫండ్

పీపీఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ నుంచి ఆరేండ్ల తర్వాత కొత్త మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌ను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ పన్ను ఆదా చేయాలనుకునే వారికి ఉపయోగపడుతుందని పీపీఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ సీఈవో నీల్ పరాగ్ పారిఖ్ తెలిపారు. కేవలం రూ.500 రూపాయలను కూడా ఇందులో మదుపు చేసే అవకాశాన్ని ఎలాంటి ఎంట్రీ, ఎగ్జిట్ లోడ్ లేకుండా కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. గత కొంత కాలంగా అనేక మంది ఇన్వెస్టర్లు కొత్త ఫండ్ కోసం కోరుతున్న నేపథ్యంలో ఈ ఫండ్‌ను ప్రవేశపెడుతున్నట్టు ఆయన తెలిపారు. గత ఏడాది కాలంలో ఈక్విటీ, డెట్ ఫండ్ల నిధులు రెట్టింపు అయ్యాయి. అలాగే మార్కెట్ పరిస్థితులు సానుకూలంగా లేనప్పటికీ గత ఏడాది కాలంలో తమ ఈక్విటీ ఫండ్ 13.31 శాతం రాబడిని ఇవ్వగలిగిందని వెల్లడించారు. ప్రస్తుతం రూ. 1896.65 కోట్ల నిధులు ఈక్విటీ ఫండ్‌లోనూ, రూ. 268.20 కోట్ల నిధులను లిక్విడ్ ఫండ్‌లోనూ ఉన్నట్టు వెల్లడించారు. ఈక్విటీ ఫండ్‌లో 26.14 శాతం నిధులను అమెరికన్ మార్కెట్‌లో గూగుల్, సుజుకి మోటార్స్, ఫేస్‌బుక్, అమెజాన్, నెస్లే, 3ఎం లాంటి దిగ్గజ కంపెనీల్లో మదుపు చేసినట్టు వెల్లడించారు. కాగా, కొత్తగా ప్రవేశపెడుతున్న టాక్స్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా మొదటి ఏడాదిలోనే దాదాపు రూ. 50 కోట్లను సమీకరించగలమన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎస్ఐపీల రూపేణా ప్రతీ నెలా దాదాపు రూ. 25 కోట్ల రూపాయల మదుపు తమ ఈక్విటీ స్కీమ్‌లో జరుగుతున్నట్టు వెల్లడించారు.